17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 06 జూన్ 2024 | పేజీలు 8




అనంతపురం నగరపాలక సంస్థ కేరాఫ్ అవినీతి.

## ఎటు చూసినా అనంత(౦) అనధికారికం!!

- మామూళ్లతో ఏసీబీ, విజి"లెన్స్‌కు ముసుగు
- అందిన కాటికి దోచుకున్న నగర పాలకవర్గం
- ప్రభుత్వం ఏదైనా అంతా తానై వ్యవహరిస్తున్న ఓ మహిళ అధికారిణి
- అర్బన్ వైసీపీ ఓటమికీ ఇదో కారణమంటూ విమర్శలు

04 పేజీలో

ఇందు కలదు అందు లేదు అన్న సందేహం లేకుండా.. ఎందెందు వెతికినా అక్రమాల సునామీని తలపిస్తాయి. ఎన్ని చేసినా ఏమి చేసినా తమను ఎవరూ ఏమి చేయలేరనే అధికార అహంభావంతో ఆఖరికి దర్యాప్తు, నిఘా సంస్థల కళ్ళకు ముసుగేసి మామూళ్లతో సరి చేశారన్న బహిరంగ విమర్శలున్నాయి.

అనంతపురం నగరపాలక,మేజర్ న్యూస్



సుభాష్ రోడ్డు రిలయన్స్ ట్రెండ్ పక్కన అనధికారిక సెల్లార్తో అదనంగా నిర్మాణాల మీద నిర్మాణాలు...మామూళ్ల కోసం ఓ రెండు సార్లు తొలగింపు కూడా చేశారు...

### మచ్చుకు కొన్ని తీసుకుంటే...

నగర రహదారుల్లో చల్లే బ్లీచింగ్ పౌడర్ మొదలు, కార్మికులకు అందించే పనిముట్లలోనూ అవినీతి, కుక్కలకు ఆపరేషన్ చేసినట్లుగా, గుత్తి రోడ్డు డంపింగ్ యార్డ్ లో చెత్తను ఎరువుగా మార్చు చేసి తరలించినట్లుగా, వర్టికల్ గార్డెన్, ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పేరుతో, ఫ్లై ఓవర్ ఏర్పాటలోనూ, ఇక కార్యాలయం లోపలి విషయానికి వస్తే అత్యంత అవినీతి ఆరోపణలు ఎదుర్కున్న డిప్యూటీ ఇంజనీర్ (డిఈ) రాంప్రసాద్ అన్నింటికీ కారణమైన అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా



### మాజీ మంత్రి పరిటాల సునీతకు శుభాకాంక్షల తాకిడి...

- వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..
- గ్రామాల్లో సంయమనంతో ఉండాలని సూచన

## జనసంద్రంగా మారిన వెంకటాపురం...

### అన్ని దారులు వెంకటాపురం వైపే...

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం వెంకటాపురం గ్రామం జన సంద్రంగా మారింది. మాజీ మంత్రి పరిటాల సునీత నాల్గవ సారి విజయం సాధించడంతో ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు జనం పోటెత్తారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలే కాకుండా శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, భారీగా తరలివచ్చారు. బీజేపీ, సీపీఐ నాయకులతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా, ధర్మవరం, పెనుకొండ నియోజకవర్గాలనుంచి మరియు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల నుంచి సుమారు 20వేల మందికి పైగా తరలి రావడంతో వెంకటాపురం కిక్కిరిసిపోయి కనిపించింది. రామగిరి మార్గంలో వందలాది వాహనాలు రావడంతో ట్రాఫిక్ జామ్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ తాకిడి కనిపించింది. కేక్‌లు కట్ చేయడంతో

మిగతా 04 ››



# గ్రంథాలయంలో శ్రీధర్ వేసిన చిత్రాల ప్రదర్శన



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరాలు 18వ రోజు గ్రంథాలయాధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం 18వ రోజు సుప్రసిద్ధ చిత్రకారుడు కె శ్రీధర్ వేసిన అనేక రకాలైన చిత్రాలను ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శించడమైనది. వాటితో పాటు పుస్తక ప్రదర్శన విదేశీ కరెన్సీ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కోసం ఏర్పాటు చేయడమైనది. సహ గ్రంథాలయ అధికారిని ఎమ్ హేమలత ద్వారా పిల్లలకు తెలుగులో వ్యాకరణము చదవడం నేర్పించడమైనది. పిల్లల ఉత్సాహం కోసం క్యారం బోర్డు, చెస్ ఆడించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహ గ్రంథాలయ అధికారిణి ఎమ్ హేమలత, సి రాము, రికార్డ్ అసిస్టెంట్ మరియు పాఠకులు పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించకపోతే కఠిన చర్యలు

## ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరు కావాలని, సమయపాలన పాటించడంలో ఎలాంటి తేడాలు వచ్చినా సహించేది లేదని ఎంపీడీవో సుబ్బరాజు హెచ్చరించారు. బుధవారం ఎంపీడీవో పట్టణంలోని 1, 2వ సచివాలయాలతో పాటు మండల పరిధిలోని బూదగవి గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. బయోమెట్రిక్ అటెండెన్స్, సిబ్బంది విధుల పట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం సచివాలయ సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరు కావాలని, విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని సూచించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పెన్షన్ కానుక పథకం కింద మే 2024 నెలకు సంబంధించి మండలంలో మొత్తం 3064 పింఛన్ లకు గాను 3022 పింఛన్లు లబ్ధిదారులకు ఇంటి వద్ద పంపిణీ చేసినట్లు చెప్పారు. 98.63శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి జయరాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, నారాయణస్వామిలను సత్కరించిన వై సుదర్శన్ బాబు, కావలి రామాంజినేయులు





**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ సిబ్బంది అయిన వై సుదర్శన్ బాబు, కావలి రామాంజనేయులు ఇద్దరు పార్టీ విజయానికి మీ వంతు కృషి చేశారని ఇరువురిని అభినందించడం జరిగినది. అలాగే గుమ్మనూరు జయరామ్‌ను, గుమ్మనూరు నారాయణ స్వామిలను వారివురు సత్కరించడమైనది. ఇంకా అత్యున్నత పదవులు పొందడానికి మరియు పార్టీ అభివృద్ధి కోసం మా వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

# పెన్షన్ లబ్ధిదారులకు 98.62% పెన్షన్లు పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో మే నెలకు సంబంధించిన పెన్షన్ పంపిణీ 98.62 శాతం పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. మండలం మొత్తంగా 1662 పెన్షన్ లబ్ధిదారులకు గాను 1639మందికి డోర్ టు డోర్ ద్వారా పెన్షన్ లబ్ధిదారులకు 98.62 శాతం పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ

# ప్రతి ఒక్కరి బాధ్యత



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించాలని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి అవి వృక్షాలుగా ఎదిగేలా పరిరక్షించాలని ఉరవకొండ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజమ్మ, రబియా, ఉమారాణి, సురేఖ తెలిపారు. బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు అంగన్వాడీలతో కలిసి మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు అవరోధమని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గాలి, నీరు మానవాళికి ప్రాణాధారమని, వాటిని వినియోగించే మనందరం తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలకు విత్తనాలు సేకరించడం, వాటిని నాటించడం, మొక్కలు పెంచడం, సంరక్షించడం లాంటి పనుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయ, తిరుపాల్ బాయ్, రాజేశ్వరి, అరుణ, సురేఖ, పద్మ, పద్మావతి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు..

## ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ అభినందనలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కు ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే కేశవ్ స్వగ్రామం పెద్ద కౌకుంట్ల లో కలిసిన ఏపీటీఎఫ్ ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీటీఎఫ్ నాయకులు బి. హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, ఉరవకొండ ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు పాండురంగ, విడపనకల్ ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి టి. నరసింహులు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కు పూలమాలతో సత్కరించారు. ఉద్యోగ ఉపాధ్యాయులు, అన్ని వర్గాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకుల సహకారంతోనే ఇంతటి విజయం సాకారం అయిందని కేశవ్ తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్డీఏ ప్రతినిధులతో కలిసి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఏపీటీఎఫ్ ప్రతినిధులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలాల మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. దాదా ఖలందర్, ఎస్. ఇమాం సాహెబ్, ఎస్. కిషోర్, కె. నాగేంద్ర, ఎం. మహేశ్వరప్ప, సి. మనోహర్, జి. సోమశేఖర్, మల్లేష్, చెన్న రాయుడు, చాబాల మనోహర్, బొమ్మనహాల్ అశోక్, బొమ్మనహాల్ ఏపీటీఎఫ్ అధ్యక్షులు కె. వన్నూర్ స్వామి, సింగాడి భాస్కర్, సీనియర్ ఉపాధ్యాయులు బి. కిష్టప్ప, డి. యుగంధర్, తలారి రామాంజనేయులు, కందేపల్లి అనిల్ కుమార్, చీకుల గురికి ధనుంజయ, ఉండ బండ శేఖర్, పంపాపతి, మధు, గిరీశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి నాయకుల సంబరాలు

**గుత్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమితో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించి గెలవడంతో ఏపీ బీసీల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టిడిపి నాయకులు కేఈ. సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మంగళవారం సంబరాలు జరపుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ప్రభంజనం సృష్టించడంతో సంబరాలు జరుపుకున్నారు. కేఈ.సురేష్ గౌడ్ ఇంటి వద్ద బాణసంచా పేల్చారు. కేకును కట్ చేసి పంచి పెట్టారు. అలాగే పలువురికి స్వీట్లను తినిపించారు. అనంతరం కేఈ. సురేష్ గౌడ్ ను ఫెడరేషన్ సభ్యులు, అభిమానులు శాలువా పూలమాలలతో సత్కరించారు. గుంతకల్లు నియోజకవర్గం కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం గెలుపునకు కేఈ.సురేష్ గౌడ్ తన వంతు కృషి చేశారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నియోజకవర్గం అభివృద్ధితో పాటు పెదలకు సంక్షేమం చేకురిందన్నారు. టిడిపిని ఆదరించి గుమ్మనూరు జయరాం గెలుపు సహకరించిన నియోజకవర్గ ప్రజలకు,నాయకులకు,కార్యకర్తలకు టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.



# టిడిపి నాయకుడు కృష్ణ తల్లి మృతికి నివాళులర్పించిన గుమ్మనూరు నారాయణ

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు పట్టణ కతలవీధికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ ఏజెంట్ కృష్ణ తల్లి స్వర్గస్తులైన విషయంను తెలుసుకొని, వారి స్వగృహానికి వెళ్లి సంతాపం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ బీఎస్ కృష్ణ రెడ్డి, టీడీపీ నియోజకవర్గ రిప్రజెంటేటివ్ ముక్కన గారి గుణశేఖర్, కోడి సీనా, 18 వార్డు ఇంచార్జ్ ఉడదాల శివ మరియు తదితర టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీకే పార్థ, పల్లె సింధూరరెడ్డిలకు అభినందనలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలను టీడీపీ నాయకులు వడ్డె సిమెంట్ పోలన్న, వడ్డెర సంక్షేమ సంఘం పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు జెరిపిటి కృష్ణమూర్తిలు అభినందనలు తెలియజేశారు. బుధవారం వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. బీకే పార్థసారధి, పల్లె సింధూరరెడ్డి, పల్లె రఘునాథరెడ్డిలకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇది ప్రజా తీర్పు అని, తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో 2024 ఎన్నికలను గుర్తుండిపోయేలా తీర్పు ఇచ్చారన్నారు. రాక్షస పాలనను అంతమొందించి సువర్ణపాలనకు ప్రజలు పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాసులు, కృష్ణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## అనంతలో దగ్గుపాటి ఘన విజయం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారి ఘన విజయం సాధించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది, అదేవిధంగా దగ్గుపాటి ప్రసాద్ అన్న మాట్లాడుతూ నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి అనంతపురం ప్రజానీకానికి, కార్యకర్తలకు,నాయకులకు, మహిళలకు నాతోటి కృషి చేసి గొప్ప మెజారిటీ కోసం సహకరించిన అందరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియచేసారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు షౌకత్ ఖాన్, మహబూబ్ బాషా, నూర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

### వ్యాధి నిరోధక టీకాల నిర్వహణకు

## పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని, టీకాల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూల్య పాలెం లో బుధవారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించగా, వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకాల నిర్వహణను పరిశీలించి, గర్భవతులకు జరిగే వైద్య పరీక్షలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఎలాంటి చిన్న జబ్బు వచ్చినా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా ఆడపిల్లలకు నిర్ణీత వయస్సులో పెళ్లిళ్లు జరగాలని, చిన్న వయసులో వివాహాలు జరిగితే ఆరోగ్యపరంగా ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయని చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భ్రమరాంబ, ఎంఎల్హెచ్‌పి అనురాధ, సూపర్వైజర్ నాగ శంకర్, ఆశాకార్యకర్తలు లీలావతి, నాగరత్నమ్మ, గర్భవతులు పాల్గొన్నారు.

## దొరికిన డబ్బును బాధితులకు అందించిన జనసేన కార్యదర్శి ఉప్పర పవన్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** హానకనకల్ గ్రామానికి చెందిన కుమ్మతి గుర్రప్ప కుమారుడు



కుమ్మతి శివారెడ్డికి చెందిన 13వేల రూపాయలు బ్యాంకు బుక్కులు రైతు పాస్ పుస్తకములు చెక్ బుక్కులు కలిగిన సంచి జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పర పవన్‌కు దొరకడంతో నిజాయితీతో ఆధార్‌పై ఉన్న ఫోన్ నెంబర్లు ఆధారంగా బాధితుడు శివారెడ్డికి ఫోన్ చేసి తెలిపి కనేకుల శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శివారెడ్డికి అందించాడు. జనసేన కార్యదర్శి పవన్ తెలిపిన వివరాల మేరకు బుధవారం మధ్యాహ్నం రామనగరం అందుగల ఒక హోటల్ నందు ఉండగా ఒక సంచి కనిపించడంతో సంచి తీసి చూడగా సంచిలో 13 వేల రూపాయలు నగదు వివిధ బ్యాంకు బుక్కులు ఉన్నాయని తెలిపారు. ఆధార్ కార్డులో ఉన్న పేరు కుమ్మతి శివారెడ్డి ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి కనేకల్ రమ్మని నగదు పుస్తకాలు అప్పగించిన తెలిపారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిజాయితీపరుడు ఆయన ఆశయాలకు అనుగుణంగా దొరికిన డబ్బును బాధితుడు శివారెడ్డి కి అందించినట్లు ఉప్పర పవన్ తెలిపారు. ఈ కాలంలో పరులు సమకోసం ఎన్నో అఘాయిత్యాలు చేస్తున్న తరుణంలో చేతికి దొరికిన డబ్బును నిజాయితీతో బాధితుడుకి డబ్బులు అప్పగించడంతో స్థానికులు ఉప్పర పవన్ కుమార్‌ను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాము పాల్గొన్నారు.

## కాలువ గెలుపు పై సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు

**ప్రతి ఒక్కరికి కృతజ్ఞతగా ఉంటా : హనుమంత్ రెడ్డి**

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచినందువలన మండల పరిధిలోని గోడిసెలపల్లి గ్రామంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాదాలూరు, దొడగట్ట, గొడీసలపల్లి, కుడ్లూరు, హనుమాపురం తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొని భారీ ఊరేగింపుతో సంబరాలు చేసుకున్నారు. అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై విరుచుకు పడడంతో పాటు, అధిక ధరలు పెంచి ప్రజలను చిత్రహింసలకు గురి చేసిన అరాచక ప్రభుత్వాన్ని అంతం చేయడానికి రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం



కూటమికు అత్యధిక సీట్లను గెలిపించి, ప్రజా పార్టీగా కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చింది అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి తప్ప కక్షలు వ్యక్తిగత కక్షలకు తెలుగుదేశం ప్రభుత్వం తావు ఇవ్వకుం డా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులను నియోజకవర్గ ప్రజలు అత్యధిక ఓట్లతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపి, ప్రజల రుణం తీర్చుకుంటామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### మండలంలో కన్నుల పండువగా

## పర్యావరణ దినోత్సవం

**లక్ష విత్తనబంతులు విసిరిన విలువలబడి విద్యార్థులు**

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని కుందుర్పి మండలం వ్యాప్తంగా ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలువలబడిలో బుధవారం కన్నుల పండుగ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాస్త్రసాంకేతిక మండలి సహకారంతో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా విలువలబడి విద్యార్థులకు వేసవిశిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న విషయం తెలిసింది. మానవ మనుగడకు అవసరమైన చెట్లను పెంచడం కోసం ప్రపంచ పర్యావరణ దినోత్సవ రోజున లక్షవిత్తన బంతులు తయారుచేసి వివిధ ప్రాంతాల్లో వాటిని విసరటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మండల వ్యాప్తంగా 18విలువలబడులో వేలాదిమంది విద్యార్థులు వివిధ రకాల విత్తనాలతో తయారు చేసిన విత్తన బంతులను ఆయాగ్రామాల పరిసర ప్రాంతాలలోనూ రోడ్డుకిరు వైపులు, కొండలు, గుట్టలుగట్టలపై విద్యార్థులు నాటారు. మండల పరిధిలోని ఎనుములదొడ్డి విలువలబడి ఆధ్వర్యంలో అటవీ ప్రాంతంలో, రాధాస్వామి కొండ సమీపంలో, ఇతర ప్రాంతాలలో విద్యార్థులు విద్యార్థులకు విత్తన బంతులు వెదజల్లారు. ఎనుములదొడ్డిలో జరిగిన పర్యావరణ దినోత్సవ కార్యక్రమానికి ఎస్కే(సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్) వ్యవస్థాపకులు ప్రముఖ గాయకులు, ప్రకృతిప్రేమికుడు లెనిన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, కాలుష్యం నుండి మనల్ని మనం రక్షించుకోవడా డానికి మొక్కలు నాటడమే ఏకైక మార్గమన్నారు. చెట్లను విపరీతంగా నరికి వేయడం, వాహనాలు, పరిశ్రమల ద్వారా వెలువడుతున్న కర్బన ఉద్గారాలవల్ల గాలిలో ఉష్ణోగ్రత, కాలుష్యం విపరీతంగా పెరుగుతోందని దీనివల్ల భూతాపంపెరిగి మంచుపర్వతాలు కరిగి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని, ఈ పరిస్థితిని ఎదుర్కోవాటానికి ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా చేసుకుని మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా విలువల బడుల విద్యార్థులందరూ వారి గ్రామాలలో పర్యావరణ నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. మొక్కలు నాటాలంటూ, ప్రకృతిని కాపాడుకోవాలంటూ విలువల బడుల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, అందరినీ ఆలోచింపచేసాయి.

ఈ కార్యక్రమంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు టి రాజు, అశ్వతనారాయణ కోఆర్డినేటర్లు లక్ష్మణమూర్తి, బొమ్మలింగ, రఘువీరా, దిలీప్, శ్రీకాంత్, విలువలబడి ఉపాధ్యాయులు నాగరాజు, నింగప్ప, శ్రీలత, చంద్రన్న, అనిత, మంజుల, గిరి ప్రసాద్ హనుమంతరాయుడు, సౌమ్య మల్లికార్జున, లీలావతి, ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.





### ఆటోను ఢీకొన్న బస్సు ...

## ఇద్దరు దుర్మరణం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొనడంతో ఇద్దరు దుర్మరణం చెందిన ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు వేకువ జామునే ( 5.30గంటలు ) హైదరాబాదు నుంచి ఉరవకొండ మీదుగా కళ్యాణదుర్గం వెళ్తున్న సికింద్రాబాద్ ఆర్టీసీ బస్సు రాకెట్ల నుంచి ఉరవకొండ వైపు వెళ్తున్న ఆటోను ఢీకొనడంతో ఆటో నడుపుతున్న డ్రైవర్ తో పాటు మరో మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామాల్లో కూరగాయలు అమ్మడానికి వెళుతున్న క్రమంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో రాకెట్ల గ్రామానికి చెందిన ఆటోలో వెళ్తున్న నాగభూషణ (56) మరో వృద్ధురాలు హనుమక్క (65) అక్కడకక్కడే మృత్యువాత పడ్డారు. మృతదేహాలను శవ పరీక్షలు కోసం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని శవాగారానికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉరవకొండ పోలీసులు తెలిపారు.

## మండలంలో టిడిపి సంబరాలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో విజయదుంధి మోగించటంతో కుందుర్పి మండలంలోని అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.



## జనసంద్రంగా మారిన
# వెంకటాపురం...

▸▸ మొదటి పేజీ తరువాయి

పాటు పెద్ద ఎత్తున పూలహారాలు, శాలువాలు తీసుకొచ్చి సునీతకు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ను సత్కరించారు. ఎక్కడ విన్నా జై పరిటాల జై టీడీపీ అన్న నినాదాలే వినిపించాయి. తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ సునీత, శ్రీరామ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇలవేల్పు యల్లమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రతి ఒక్కర్నీ తాము గుర్తుంచుకుంటామన్నారు. పార్టీ కోసం చాలా మంది అలుపెరగకుండా పని చేశారని.. వారికి భవిష్యత్ లో తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. మన విజయం తర్వాత గ్రామాల్లో సంబరాలు చేసుకునే సమయంలో సంయమనంతో ఉండాలన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, కవ్వింపు చర్యలకు పాల్పడినా.. సహనం కోల్పోవద్దన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని.. ఆతర్వాత అంతా కలసి మెలసి ఉండాలని సూచించారు.



# కౌంటింగు ప్రశాంతంగా ముగిసేందుకు భద్రతా చర్యలు చేపట్టిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు



- అందరూ అంకితభావం, చిత్తశుద్ధితో పని చేయడం ముదావహం
- ఇదే స్ఫూర్తితోనే మరికొన్ని రోజులు శ్రమించి జిల్లాను ప్రశాంతంగా ఉంచుదాం
- అదేవిధంగా ... కౌంటింగు ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు

### జిల్లా ఎస్పీ గౌతమిసాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కౌంటింగు ప్రశాంతంగా ముగిసేందుకు భద్రతా చర్యలు చేపట్టిన ప్రతీఒక్కరికీ జిల్లా ఎస్పీ గౌతమిసాలి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో నిన్న కౌంటింగు బందోబస్తు విధుల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది మరియు కేంద్ర, రాష్ట్ర బలగాలతో ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఎస్పీ సమావేశమయ్యారు. అందరూ సమిష్టిగా కష్టపడటం వల్లనే జిల్లాలో కౌంటింగు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందన్నారు. ప్రతీ ఒక్కరు అంకితభావం, చిత్తశుద్ధితో పని చేయడం ముదావహం అన్నారు. పోలింగు తర్వాత తలెత్తిన ఘర్షణలు, అల్లర్ల వల్ల అందరి దృష్టి జిల్లాపైన ఉండేదన్నారు. ఎన్నికలలో ఆఖరు మరియు కీలక ఘట్టమైన కౌంటింగు ప్రశాంతంగా ముగించేలా ఉత్తర్వులు జారీ కావడంతో పాటు అదనంగా బలగాలు రావడం జరిగిందన్నారు. అయినప్పటికీ... కౌంటింగు రోజున అవాంఛనీయ ఘటనలు తలెత్తే అవకాశం ఉండొచ్చని అనుకున్నారు. అయితే ప్రశాంతంగా ముగియడం శుభ పరిణామమన్నారు. ఇదే స్ఫూర్తితోనే మరికొన్ని రోజులు శ్రమించి జిల్లాను ప్రశాంతంగా ఉంచుదామని పిలుపునిచ్చారు. అదేవిధంగా.. కౌంటింగు ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసమావేశంలో పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది మరియు కేంద్ర, రాష్ట్ర బలగాల పోలీసులు పాల్గొన్నారు.



# ఇది కార్యకర్తల విజయం

### - గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** పామిడి, సార్వత్రిక ఎన్నికల్లో గుంతకల్లు నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం విజయం కార్యకర్తల విజయమేనని గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని రంగాలను వైసీపీ భ్రష్టు పట్టించిందన్నారు. ఏ రంగంలోనూ అభివృద్ధి లేదన్నారు. దీంతో యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని రంగాలకు చెందిన వారు స్వచ్ఛందంగా వైసీపీని పారద్రోలారన్నారు. ఇది ప్రజా తీర్పు అన్నారు. అయితే టీడీపీలోనే కొందరు లబ్ధి పొంది తెర వెనుక వైసీపీకి ప్రచారం చేసి ఓట్లు వేయించి టీడీపీ విజయం సాధించగానే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. టీడీపీలో తాము అనుభవిస్తున్న పదవులకు రాజీనామాలు చేసి నైతిక విలువలను కాపాడుకోవాలని సూచించారు. టీడీపీని ఆదరించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీలు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, నాయకులు శ్రీరాములు, శివారెడ్డి, సుంకప్ప, షేక్షావలి, ఓబులేసు, చంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రావణికి అభినందనలు
# తెలిపిన టిడిపి నాయకులు



**అనంతపురం,మేజర్ న్యూస్ :** శింగనమల ఎమ్మెల్యేగా గెలుపొందిన బండారు శ్రావణి శ్రీ కి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ,రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి జిల్లా అఖిల భారత కాపు సమైక్య కార్యదర్శి మాసుల చంద్రమోహన్ , టిఎన్టీటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గోగుల నాగభూషణ,సీనియర్ నాయకులు పెద్ద నాగమణి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, 4వసారి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం శుభ పరిణామం అనిని వారు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అంటే పేద,బడుగు,బలహీన వర్గాల పార్టీ అని ప్రజలు నిరూపించారని తెలియజేశారు.

## ప్రసాద్ కాలు మోపడమే
# ఆలస్యం



పాత డీఈఓ కార్యాలయం ఎదురుగా.... అనధికారిక సెల్లార్ తో అనుమతి ఒకలా నిర్మాణం మరోలా..



సుభాష్ రోడ్డు రిలయన్స్ ట్రెండ్స్ పక్కన ఫుల్ డివియేషన్ తో అనధికారి క సెల్లార్తో

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇప్పటికి కూడా ఇక్కడే జీతాలు ఇవ్వడం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగక మానదు. ఇలా చెప్పుకుంటూ పోతే నగరపాలకలోని రెవెన్యూ విభాగంతో పాటు అన్ని విభాగాల్లో కూడా అవినీతి తారా స్థాయికి చేరిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### ప్రసాద్కాలు మోపడమే ఆలస్యం... కాసుక కూర్చున్నారు!

అనంత నగరపాలక పరిధిలోని ఏ డివిజన్లో చూసినా అనధికారిక కట్టడాలు హద్దులు మీరినట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక్కో అనధికారిక కట్టడానికి ఒక్కో రేట్ ఫిక్స్ చేసి భారీగా వసూళ్ల పర్వం సాగినట్లు తెలిసింది. అనధికారిక సెల్లార్కు ఒక రేటు, అదనపు నిర్మాణాలకు మరో రేటు, అనుమతి ఒకలా నిర్మాణం మరోలా చేపడితే ఇంకో రేటు, ఎలాంటి అనుమతులు లేకుండా 14% ఎగ్గొట్టి నిర్మాణాలు చేపడితే ఒక రేటు, నిర్మాణాల్లో 14% పన్ను లేకుండా అనుమతులు మంజూరు చేస్తే ఒక రేటు, మార్ట్ గేజ్ స్థలాన్ని వారికే అప్పగిస్తే మరో రేటు ఇలా ఒక్కటేంటి కొత్త కొత్తగా రకరకాలుగా దోచుకోవడం దాచుకోవడమే నైజంగా అనంతనగరంలో అనధికారిక కట్టడాలను ప్రోత్సహించారు. ఇంత జరుగుతున్నా దర్యాప్తు, నిఘా సంస్థలు అటువైపు రాకపోవడంపై ఎన్నో అనుమానాలు కూడా కలుగుతున్నాయి. ప్రస్తుతం ట్రెండ్ మారింది అందరి అంచనాలు తారుమారు చేసేలా కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందారు. అనంతపురం అర్బన్ పరిధిలో దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే ఆయన నగర పాలకలో కాలు మోపడమే ఆలస్యం కాసుక కూర్చున్నారట అవినీతి, అక్రమార్కులు. అనంత నగరపాలక సంస్థలో పలువురు పాలకవర్గం అధికారులు అనధికారిక కట్టడాల మాటున దొబ్బి తిన్న కొన్ని భవంతులను ఉన్నత అధికారులకు, నూతన ప్రజా ప్రతినిధికి తెలిసేలా 'మేజర్ న్యూస్' బహిర్గతం చేస్తోంది ఇలా.. ఈ కథనంలో కనిపిస్తున్న భవంతులని ఒక్కసారి పరిశీలిస్తే ఏ ఒక్క దానికి కూడా సెల్లార్ అనుమతి లేదు, అనుమతి ఒకలా తీసుకొని నిర్మాణాలు మరోలాచేపట్టారు. అసలుకే ఎసరు పెట్టేలా 14 శాతం పన్నుకే పంగనామం పెట్టారు. మొత్తానికి బాగా దొబ్బి తిన్నారు. తండ్రి చాటున అందలమెక్కి పాతుకుపోయి అనంతపురం నగరపాలక సంస్థలో ఓ చిరు మహిళా అధికారిణి తండ్రి చాటున ఉద్యోగంలోకి చేరి అడ్డదారిలో అందలమెక్కి నగరపాలక ప్లానింగ్ విభాగంలో అంతా తానే అన్నట్లుగా నగరంలో ఎటు చూసినా అనధికారిక కట్టడాలను ప్రోత్సహిస్తున్నదన్న బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈమె అనతి కాలంలోనే విపరీతమైన ఆస్తులు సంపాదించిందని, ఎవరైనా సహ ఉద్యోగులు, బంధువులు మాట వరసకు అడిగితే వరదలా వస్తున్న ధనమంతా తన అన్న డైరెక్షన్లో సినీ ఫీల్డ్ నుంచి వస్తున్నదని చెప్పుకుంటున్నట్లు వినికిడి.



సుభాష్ రోడ్డు అనంత పురం క్లబ్ ఎదురుగా నివాసానికి అనుమతి తీసుకుని కమర్షియల్ గా ఇలా.... రూ లక్షల్లో ముడుపులు



కమలానగర్ లో జెకె మార్కెటింగ్ ఎదురుగా రోడ్డును ఆక్రమించి రెసిడెన్షియల్ అనుమతితో కమర్షియల్ గా అదనపు నిర్మాణం..



కమలానగర్ డిసిఎంఎస్ రోడ్డులో రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్ గా అదనపు నిర్మాణాలు కూడా

### అసలు ఎవరు ఆ అధికారిణి?

'మేజర్ న్యూస్' ఫోన్కు కూడా స్పందించని ఆమె ఉద్యోగంలోకి ఏ క్యాడర్లో చేరింది, ఆమె బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ఎలా అయింది? ఎంతోమంది ఉన్నత ఇంజనీరింగ్ చదువులు చదివిన వారు గ్రామ సచివాలయాలలో ఉన్నప్పటికీ ఈమెకు మాత్రమే ఆ ప్రత్యేక జీవో ను ఏ విధంగా సృష్టించారు.. ఆమె అపాయింట్మెంట్కు సంబంధించిన జీవో జిరాక్స్ కాపీ తో పాటు మరిన్ని వివరాలు వచ్చే సంచికలో పాఠకుల ముందుకు మీ 'మేజర్ న్యూస్.' మరి ఈ కథనంపై జిల్లా అధికారులు, నగరపాలక కమిషనర్ మెఘా స్వరూప్, అర్బన్ ఎమ్మెల్యే ప్రసాద్ ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# కండిషన్‌లో ఉన్న స్కూల్ బస్సులకే ఎఫ్‌సీలు

- జిల్లాలో 732 బస్సులకు రిజిస్ట్రేషన్..
- మే 28 వరకు 302 ఎఫ్‌సీలు జారీ..
- జూన్ 12 నుంచి స్కూల్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్
- జిల్లా రవాణశాఖ అధికారి ఎం.వీర్రాజు





అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల స్కూల్ బస్సులు కండిషన్‌లో ఉంటేనే ఎఫ్‌సీ (ఫిట్‌నెస్ సర్టిఫికెట్)లు జారీ చేస్తున్నామని జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.వీర్రాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 12 నుండి విద్యాసంస్థలు ప్రారంభం కానుండటంతో జిల్లాలో ఆర్టీవో కార్యాలయాలకు ఎఫ్‌సీలు మంజూరు, రెన్యువల్ కోసం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులు వస్తున్నాయన్నారు.స్కూల్ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్కూల్ బస్సులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు సక్రమంగా ఉండి, బస్సులు కండిషన్‌లో ఉంటేనే ఎఫ్‌సీలు జారీ చేయాలని ఆర్టీవో అధికారులకు కచ్చితమైన ఆదేశాలు ఇచ్చామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 732 స్కూల్ బస్సులకు రిజిస్ట్రేషన్ ఉందని, ఇందులో ఏనిమిదేళ్ల లోపు ఉన్న స్కూల్ బస్సులు 380 ఉన్నాయని తెలిపారు. మిగిలిన స్కూల్ బస్సులన్ని 8 ఏళ్ల నుండి 15 ఏళ్ల వయస్సు మధ్య ఉన్నాయని తెలిపారు. 15 ఏళ్ళు కాల పరిమితి దాటిన స్కూల్ బస్సులకు ఎఫ్‌సీలకు అనుమతే లేదన్నారు. 15 ఏళ్ల కాలపరిమితి దాటిన స్కూల్ బస్సులు విద్యా సంస్థల యాజమాన్యాలు వినియోగిస్తుకుంటే సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మే 28 వరకు 302 స్కూల్ బస్సులకు ఎఫ్‌సీలు జారీ చేసినట్లు తెలిపారు.

**జూన్ 12 నుండి స్కూల్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్**

జిల్లాలో విద్యా సంస్థలు ప్రారంభమైన జూన్ 12 నుండి స్కూల్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి ఎం.వీర్రాజు తెలిపారు. ఆర్టీవో, ఎంఈఐలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్కూల్ బస్సులను తనిఖీలు నిర్వహిస్తారన్నారు. ఈ తనిఖీలో నిబంధనల ప్రకారం ప్రతి స్కూల్ బస్సుకు ఎఫ్‌సీ రెన్యువల్ అయిందా, ఇనూరెన్స్ కాలపరిమితి ఉందా, అగ్నిమాపక పరికరం, అత్యవసర కిటికి, బస్సులు డోర్లు భద్రంగా ఉన్నాయా, ప్రథమ చికిత్స పెట్టె, డ్రైవర్‌కు డ్రైవింగ్ లైస్సెను, బస్సు కాల పరిమితి ఎంత వరకు ఉంది అనే అంశాలపై రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న స్కూల్ బస్సులను కచ్చితంగా సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. స్కూల్ పిల్లల భద్రత తమ ముఖ్య కర్తవ్యమని, జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమన్యాలు తప్పనిసరిగా తమ స్కూల్ బస్సులకు రవాణా శాఖ సూచించిన నిబంధనలను పాటించాలని తెలియజేశారు. విద్యార్థులను కూడా పరిమితికి మించి స్కూల్ బస్సుల్లో తరలిస్తే చర్యలు తప్పవని జిల్లా రవాణా శాఖ అధికారి తెలిపారు.

# సత్యసాయి ట్రస్ట్ సభ్యుడిని కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే



పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన పల్లె సింధూర కుటుంబ సభ్యులతో కలిసి సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ ను కలిశారు. బుధవారం ఉదయం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర కుటుంబ సభ్యులు పట్టణంలోని సత్యమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. సత్యమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్ ను కలిశారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ అభివృద్ధికి సత్యసాయి ట్రస్టు సహకారం కావాలని పల్లె సింధూర రత్నాకర్ ను కోరారు. పుట్టపర్తి పట్టణ అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని రత్నాకర్ చెప్పినట్టు సమాచా రం. అనంతరం పల్లె సింధూర వందలాది మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వెళ్లారు.

# బైక్ రిపేరిలో నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశాలు

**– ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏ ఎఫ్ ఎ కాలేజి సెంటర్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు బైక్ రిపేర్‌లో నైపుణ్య శిక్షణ అందించడంతోపాటు ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. వారికి శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తామని తెలిపారు. టూ వీలర్ మెకానిజమ్ (బైక్ రిపేరి) కోర్సు నందు అధిక నాణ్యత గల సాంకేతికత మరియు సౌకర్యాలతో శిక్షణ ఇవ్వబడుతుంది. టూ వీలర్ మెకానిజమ్ (బైక్ రిపేరి) శిక్షణతో పాటు ప్రతి విద్యార్థికి కస్టమర్లతో వ్యవహరించడం, ఇంగ్లీష్ నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం యందు శిక్షణ ఇవ్వబడుతుంది. వారికి 45 రోజులపాటు అత్యుత్తమశిక్షణ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉండాలన్నారు. 5వ తరగతి పాస్ / ఫెయిల్ నుండి 10 వ తరగతి పాస్ / ఫెయిల్ , ఐటిఐ పాస్ / ఫెయిల్, ఇంటర్మీడియట్ పాస్ / ఫెయిల్ అయిన వారు అర్హులని తెలిపారు. ప్రతి విధ్యార్ధికి శిక్షణాకాలం నందు మధ్యాహ్న భోజనం ఉచితముగా అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ కేంద్రం చిరునామా ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్ డి ట స్టేడియం ఎదురుగా, అనంతపురము మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు : 93905 05952, 77807 52418 కావున నిరుద్యోగ యువకులు ఈ శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకొని ఉపాధి అవకాశములు పొందవలసినదిగా కోరడమైనది.

# కదిరి ఎమ్మెల్యే కందికుంటకు శుభాకాంక్షల వెల్లువ

- నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- పీవీఆర్ ఫంక్షన్ హాల్ నుంచి ర్యాలీ

కదిరి, మేజర్‌న్యూస్ : ఎన్నికల ఫలితాలలో కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ ఘన విజయం సాధించారు. బుధవారం కదిరి పట్టణ సమీపంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిశారు. కదిరి ఎమ్మెల్యేగా గెలుపొందిన కందికుంట వెంకటప్రసాద్ శుభాకాంక్షలను తెలియజేసుందుకు నియోజకవర్గంలోని నాయకులు వేలాదిగా తరలివచ్చారు. పుష్పగుచ్చాలు, పూల మాలలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేయాడానికి వచ్చిన నాయకులు వారు జై కందికంట.. మా ఎమ్మెల్యే నువ్వే.. మా నాయకుడు..మీతోనే అభివృద్ధి అన్న నిదాదం మారుమోగింది. వేల సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడం జరిగింది. ఒకానొక దశలో కార్యకర్తలను అదుపుచేయలేని పరిస్థితి నెలకొంది. కార్యకర్తలు, నాయకులు తరలివచ్చిన వారికి ఎమ్మెల్యే కందికుంట వారందరికీ అభివాదం చేయడంతో పుష్ప గుచ్చాలను తీసుకొని సంతృప్తి పరిచారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి పీవీఆర్ ఫంక్షన్ హాల్ నుంచి పట్టణంలోని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విక్టరీ గుర్తును చూపుతూ కొనసాగించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి, నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, తాతా శ్రీనివాసులు, నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# అహంకార వైసీపీ ప్రభుత్వాన్ని పరకతో ఊడ్చిపారేశారు

- కూటమికి అద్భుత విజయం అందించిన రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు
- టిడిపి అనంతపురము, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, వడ్డే అంజినప్ప



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్ళీ స్వర్ణయుగానికి బీజం వేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఉమ్మడి అనంతపురము జిల్లా, అనంతపురము హిందూపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, వడ్డే అంజినప్పలు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలోనూ జిల్లాలోనూ కనివిని ఎరుగని రీతిలో ఎన్డీయే కూటమిని ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. దేశంలోనే బలమైన పార్టీగా తెలుగుదేశం పార్టీ అవతరించిందని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు , జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో ఏర్పడిన ఎన్డీయే కూటమి రాష్ట్రంలో ఉన్న అహంకార జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు పరకతో ఊడ్చినట్టుగా కూకటివేళ్లతో వైసీపీని నామరూపాలు లేకుండా చేసారన్నారు. అహంకారం, సైకో విధానాలు చూడలేక విసిగిపోయి ఎన్డీయే కూటమికి అఖండ మెజార్టీ అందించారని తెలిపారు. జిల్లా చరిత్రలో ఉమ్మడి అనంతపురము జిల్లాలో 14 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలు గెలిచామంటే అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ రథసా రథి లోకేష్ పై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ ఫలితాలు ఇచ్చార న్నారు. రాబోయే రోజుల్లో జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపు తామని, తెలుగుదేశం పార్టీపై ఉన్న నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నానన్నారు. హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు వడ్డే అంజినప్ప మాట్లాడుతూ మే 13న జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలోనూ జిల్లాలోనూ తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమికి వచ్చిన ఫలితాలు ఒక చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. గత ఐదు ఏళ్లుగా ప్రజలు జగన్ అవినీతి, సైకో విధానాలు, ప్రజావ్యతిరేక విధానాలతో విసిగిపోయి జగన్ అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళి, తెలుగుయువత పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కురుమ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ కురుబ నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ నాయకు రమేష్, రంగారెడ్డి , మహేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరులో చరిత్ర తిరగరాశాం - టీడీపీ పరిశీలకుడు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :
కర్నూల్ జిల్లా కోడుమూరులో 40 సంవత్సరాల తరువాత టిడిపి జెండా ఎగురవేశామని ఆ నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు కాటప్పగారి రామలింగారెడ్డి అన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో టిడిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి 22586 ఓట్లమెజారిటితో గెలిచి చరిత్ర తిరగరాశామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరిని, పరిశీలకుడు కాటప్పగారి రామలింగారెడ్డిని పూలమాలతో పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# సత్యకుమార్ యాదవ్ ఇంటివద్ద జనసంద్రం

**-శుభాకాంక్షలు తెలపడానికి బారీగా తరలివచ్చిన కూటమిశ్రేణులు**
**శ్రేణులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే**





**ధర్మవరం మేజర్ న్యూస్..** ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఇంటి వద్ద బుధవారం జనసంద్రంగా మారింది. మంగళవారం వెలువడిన ఫలితాలలో సత్యకుమార్ యాదవ్ గెలుపొందడంతో నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు బారీ ఎత్తున తరలివచ్చి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో సత్యకుమార్ ఇంటి వద్ద ఇసుకవేస్తే రాలనంత మంది అభిమానుల తో ఆ ప్రాంతం చిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో జనసేన పార్టీ రాష్ట్రప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన కార్యకర్తలు, నాయకులతో కలిసి వచ్చి సత్యకుమార్ యాదవ్ కు పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ధర్మవరం పట్టణంతోపాటు రూరల్ బత్తలపల్లి తాడిమర్రి ముదిగుబ్బ మండలాలకు చెందిన వందలాది మంది అభిమానులు ఇండియా కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చి సత్తి కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యకుమార్ యాదవ్ ఇంటి వద్ద ఉదయం 7గంటల నుండే కూటమి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలపడానికి క్యూకట్టారు. అనంతరం ఆయన శివానగర్ లోని శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలుచేయించారు. మద్యాహ్నం 3గంటలకు హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు.

# మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించిన అంగన్వాడి కార్యకర్తలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గోరంట్ల సెక్టార్ సూపర్వైజర్ సుశీల సౌభాగ్యవతి మే 31వ తేదిన పదవీవిరమణ చేశారు. ఈ సందర్భంగా సోమందేపల్లి సిడిపివో అనురాధ మరియు ఎసిడిపివో గీతాబాయి గోరంట్ల సెక్టార్ రెగ్యులర్ సూపర్వైజర్ గా అయ్యగారి రజితను నియమించారు. గోరంట్ల సెక్టార్ తో పాటుగా బూదిలి, పాలసముద్రం సెక్టార్లు మరియు పరిగి మండలంలోని మోదా సెక్టార్ లకు ఇంచార్జ్ గా నియమించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిడిపివో అనురాధ ఆదేశాల మేరకు రజిత గోరంట్ల 1, 4 మరియు కొత్త కాలనీలో గోరంట్ల సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. మరియు కమ్మవారిపల్లి, బూదిలి, పాలసముద్రం, మల్లాపల్లి, గంగంపల్లి, నర్సింపల్లి, వడిగేపల్లి, రెడ్డిచెరువుపల్లి పంచాయితీల్లోని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటారు. మొక్కలు నాటడడమే కాదు వాటిని సంరక్షించి పర్యావరణ సమతుల్యత కాపాడాల్సిన బాధ్యత మన అందరిది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రజితతో పాటు మనోహరమ్మ, గంగరత్న, జ్యోతి, నాగజ్యోతి, రేష్మా, మంజుల, నాగమణి, భాను గాయిత్రి, నూర్జహాన్ మరియు బూదిలి పాలసముద్రం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బికెను పూలమాలలతో

# ముంచేసిన అభిమానులు

**రొద్దం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బికె పార్థసారథి ఘన విజయం సాధించిన సందర్భంగా ఆర్ మరువపల్లిలో తన నివాసం వద్ద బుధవారం ఉదయాన్నే అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకొని పూలమాలలతో ముంచేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, దాసరి రామంజి, కనుమప్పు, నరసింహామూర్తి, చంద్రన్న, హెచ్చికల రెడ్డి, గుడిసి హనుమంతు ఉన్నారు.



# చేనేత కార్మిక వర్గీయులకు, నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

**- చేనేత మహిళా నాయకురాలు సంకారపు జయశ్రీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేత కార్మిక వర్గీయులకు, నియోజకవర్గ ప్రజలకు ఈ నెల నాలుగవ తేదీన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్‌ను అఖండ మెజారిటీతో గెలిపించిన వారందరికీ ప్రత్యక్షంగా పరోక్షంగా హృదయపూర్వక కృతజ్ఞతలను చేనేత మహిళా నాయకురాలు సంకారపు జయ శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 56 సంవత్సరాలు తర్వాత నియోజకవర్గంలో ఒక బీసీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో గల వివిధ వర్గాలకు చెందిన ప్రజలు గెలిపించుకోవడం శుభదాయకమని, భవిష్యత్తులో నియోజకవర్గం అభివృద్ధి బాటలో తప్పక నడిచే అవకాశం ఉందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా సత్య కుమార్ యాదవ్ నెల రోజుల లోపే నియోజకవర్గ



ప్రజలతో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలుసుకుంటూ ప్రచారం నిర్వహించి ప్రజల హృదయాలలో గూడుకట్టుకున్నారని తెలిపారు. అతి క్లిష్టమైన పరిస్థితులలో నియోజకవర్గ ప్రజలు మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అర్ధరాత్రి వరకు తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకొని సత్య కుమార్ యాదవ్ గెలుపుకు కృషి చేయడం అనేది గర్వించదగ్గ విషయమని తెలిపారు. భవిష్యత్తులో చేనేత పరిశ్రమను నమ్ముకున్న చేనేత కార్మికులకు, వివిధ వర్గాల వారికి సమస్యలను పరిష్కరించడంలో వారు తప్పకుండా అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి, మైనారిటీ ఇతర వర్గాల వారు నమ్ముకున్న వాటిని తప్పక పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులను తెచ్చి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతారని తెలిపారు. ఇక ఈ ఎన్నికల్లో మహిళల యొక్క ఓట్లు అధికంగా ఉండడం, వారు కూడా సత్య కుమార్ యాదవ్ కు ఓటు వేయడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. చేనేత సమస్యలను పరిష్కరించడంలో, తన వంతుగా సత్య కుమార్ యాదవ్ ద్వారా పరిష్కరించేందుకు తాను కూడా నిరంతరం కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు.

# నీట్‌లో గుర్రం రామ్ చైతన్యకు 885వ ర్యాంక్



**ధర్మవరం మేజర్ న్యూస్.** ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా నీట్ లో ధర్మవరం పట్టణానికి చెందిన విద్యార్థి గుర్రం రాంచైతన్య ఓబీసీకింద 885 ర్యాంకు సాదించారు. నీట్ లో 720 మార్కులకు గాను 696 మార్కులు సాదిం చారు. దీంతో ఆల్ ఇండియా కోటాలో 2545వ ర్యాంకు రాగా ఓబీసీకింద 885 ర్యాంకు సాధించాడు. విద్యార్థి తండ్రి గుర్రం లక్ష్మీనారాయణ చేనేత వృత్తిపై ఆదారపడిజీవిస్తున్నారు. తన వృత్తి ద్వారా కుటుంబాన్ని పోషించడమే కాకుండా తనయుడు రామ్ చైతన్యను మంచి చదువులు చదివిస్తున్నారు. ఈ విద్యార్థి రామ్ చైతన్య ఇంటర్ లో 978 మార్కులు సాదించాడు. అనం తరం నీట్ పరీక్షలు రాసి ఓబీసీకింద 885 ర్యాంకు సాదించాడు. అనంతరం తల్లి దండ్రులు గుర్రంలక్ష్మీనారాయణ, రుక్మిణిలు రాంచైతన్యను అభినందిస్తూ స్వీట్లనుతినిపించారు. రాంచైతన్య మాట్లాడుతూ.. తాను ఎంబీబీఎస్ తరువాత న్యూరోసర్జన్ చేయాలన్నదే ఆశయమన్నారు. అందుకు అనుకున్నది సాధిస్తానని విద్యార్థి రామ చైతన్య పేర్కొన్నారు.. తన తల్లిదండ్రుల ఆశీర్వాదమే తనను ఉన్నత స్థాయికి తీసుకెల్లే లా చేస్తుందన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని ఖాజా పురం అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్స వం నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం రుపకుంటున్నాం. పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి అవస రమైన అవగాహన పెంచ డానికి ఈ కార్యక్రమం అంగ న్వాడీ కేంద్రాలలో జరపాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఈ కార్యక్రమాన్ని ఖాజపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం 'వేగవంతమైన భూమి పునరుద్ధరణ, కరువును తట్టుకునే శక్తి మరియు ఎడారీకరణ పురోగతి' అనే థీమ్‌తో జరుపుకుంటున్నాము. అందువలన ఈ కార్యక్రమంలో పర్యావరణం సంరక్షణ పై ప్రజలకు అవగాహన, ఇంకుడు గుంతల పై అవగాహన, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ కవర్లు వాడడం వలన కలిగే దుష్ప్రభావాలు వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అలాగే కొండపురం, మందలపల్లి సెక్టార్ల లోని అన్ని అంగన్వాడీ సెంటర్ల నందు అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమం నిర్వహించారు.

## టిడిపి ఘన విజయంతో

# సంబరం చేసుకున్న నాయకులు

**-పరిటాల సునీతమ్మకు అభినందనలు తెలియజేసిన రామగిరి టిడిపి నాయకులు...**



**రామగిరి మేజర్ న్యూస్:** టిడిపి ఘనవిజయం సాధించినందుకు రామగిరి మండల నాయకులు ఘనంగా సంబరాలను నిర్వహించుకున్నారు. బుధవారం రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల సునీతమ్మ విజయం సాధించినందుకు అలాగే ఓటు వేసిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

అలాగే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపి కేకును కట్ చేసి సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్ మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు మాజీ ఎంపీపీ పరందామయాదవ్ మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు రాప్తాడు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు పూజారి అక్కులప్ప గుర్రం శ్రీనివాసులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మండల తెదేప నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంచాలి

## - ఎంఈఓ రమణప్ప



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పర్యావరణ అసమాన తలవలన భావితరాల వారు ఎదుర్కొని దుర్భర పరిస్థితులు సమస్యలను గుర్తించి, వారికి ఆరోగ్యవం తమైన సమాజాన్ని అందించడానికి పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపులో భాగంగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఎంఈఓ రమణప్ప అన్నారు. బుధవారం స్థానిక శాంతి ఆనంద పాఠ శాలలో నిర్వహించిన పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొన్నారు. పట్ట ణీకరణ అభివృద్ధి, భారీ కర్మాగారాల నిర్మాణం, భవన నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు, నిర్లక్ష్యం, నిరక్షరాస్యత, సులాభాల కోసం విచక్షణారహితంగా అడవులను నరికి వేయడం, వాటి స్థానంలో అడవుల పెంపకం చేపట్టకపోవ డం వలన ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని అన్నారు. ప్రకృతి సమతుల్యతకు అవసరమైన విస్తీర్ణంలో అడవులు లేకపోవడం వలన పర్యావరణం దెబ్బతిని ప్రకృతి వైపరీత్యాలకు ప్రపంచం గురి అవుతోంది అన్నారు. పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ, భావితరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించడానికి విస్తృతంగా మొక్కలు నాటాలని అన్నారు, అడవుల వలన కలిగే లాభాలను, అటవీ క్షీణిత వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ మొక్కలు పెంపకాన్ని తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, హరి, సుగుణ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొ న్నారు.

## పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం..

కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని గొల్లదాని మండపం అంగన్వాడీ మర్జిన్ సెంటర్ నందు బుధవారం పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ రాధిక హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కదిరి ఐసీడీఎసఎ పరిదిలో అంగన్వాడీ మర్జిన్ సెంటర్ నందు కార్యకర్తలు, సిబ్బంది, పిల్లలకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మానవ మనుగడకు మొక్క లు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆరోగ్యంపై శ్రద్ధ, చేతుల పరిశుభ్రతపై పలు సూచనలు ఇచ్చారు. కాలుష్యానికి హాని కలిగించేప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. మానవజాతి మరిన్ని వందల సంవత్సరాలుగా మనుగడ సాగించాలంటే మొక్కలు నాటాలని తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మమత, సాయి మాధవి, సమీన, శోభ, ఇందిరమ్మ, లబ్దిదారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## ద్విచక్ర వాహనం అదుపుతప్పి మహిళకు గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని రామగిరి మండలం పోలేపల్లి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి త్రివేణి అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఉత్త వకంట్ల నుంచి పోలేపల్లికి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం జరిగింది ప్రమాదంలో గాయపడిన ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు కు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని చిన్మయ నగర్ కు చెందిన రామస్వామి అనే వ్యక్తి పేన్ల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. తన భార్యతో గొడవతో మనస్థాపం చెంది పేన్ల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగుదేశం పార్టీ వెన్నంటే ముస్లిం మైనారిటీలు

## - రాష్ట్ర ముస్లిం మైనార్టీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ



పుట్టపర్తి మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు తెలుగు దేశం పార్టీ పక్షాన ఉన్నారని రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. బుధవారం ఆయన పుట్టపర్తిలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు తీవ్ర అన్యాయం చేసిందని, ముస్లిం సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా, హాజ్ యాత్రికులకు సాయం పెంపు చేస్తానని జగన్మోహన్ రెడ్డి మాట తప్పడన్నారు. ముస్లిం మైనార్టీలు ఎక్కువ శాతం వైసీపీ ని వీడాలని నిశ్చయించుకుని ఎన్నికల ముందే టీడీపీలోకి చేరారన్నారు. ముస్లిం వర్క్ బోర్డ్ యొక్క విలువైన ఆస్తులు, రక్షణ పై నిర్లక్ష్యం వహించారని, మైనారిటీలకు 40 వేల కోట్లు రూపాయలు దక్కకుండా చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి పలు పథకాలను రద్దు చేశారని అందు చేతనే ముస్లింలు జగన్ కు దూరమై కూటమికి దగ్గరయ్యారన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో ఎక్కువ శాతం ముస్లిం మైనార్టీలు ఉన్న నియోజకవర్గాల్లో కూడా కూటమి అభ్యర్థులకు మెజార్టీ రావడం వెనక ముస్లిం మైనార్టీ నాయకుల పాత్ర ఎంతో ఉందని ఆయన తెలిపారు. వక్స్ బోర్డ్ భూముల పరిరక్షణ కొరకు, చుట్టూ రక్షణ గోడలు నిర్మించి హోంగార్డులను కాపలాగా పెడతానని చెప్పి వాటిని కాజేయడానికి ప్రయత్నాలు సాగించారన్నారు. దుల్హన్ పథకం అమల విషయంలో మూడేళ్ల పాటు ఆ ఊసే ఎత్తలేదనీ,తీరా ఎన్నికల సమయం ఆసన్నమైన తరుణంలో కొద్ది మందికి మాత్రం ఆ పథకం అమలు చేశారన్నారు. వైకాపా ప్రభుత్వంలో మసీదులు, ఈద్గాలు, దర్గాలు మరమ్మతులకు సంబంధించి నిధుల విషయంలో అలసత్వం వహించారనీ, గతంలో టిడిపి ప్రభుత్వం కోటి 25 లక్షలు వెచ్చించి ముస్లిం మైనారిటీలకు ఫంక్షన్ హాల్ నిర్మిస్తే అందులో మరుగుదొడ్లు, విద్యుత్ మరియు భూగర్భ డ్రైనేజీ పనులు వైఎస్ఆర్ ప్రభుత్వంలో చేయలేక పోయారన్నారు. 13 దేశాలలో ఉన్నత చదువుల కోసం 527 మంది ముస్లిం విద్యార్థులకు తెలుగుదేశం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తే జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కేవలం 70 మందికి మాత్రమే ఆర్థిక సాయం అందజేసి చేతులు దులుపు కుందని, రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఓటింగ్ సరళని పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీ వెన్నంటే ముస్లింలు ఉన్నారని తేటతెల్లమైందన్నారు.

# రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కాంక్షించే కూటమికి పట్టం కట్టారు

## - ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు, ప్రజల ఆకాంక్షలు ఆశయాలు భావితరాల భవిష్య త్తుకు భద్రత, ప్రజలకు సంక్షేమం రాష్ట్ర అభి వృద్ధి కూటమి పక్షాల తోనే సాధ్యమని భావించిన విజ్ఞులైన ఓటర్లు ఎన్నికలలో కూటమి పక్షానికి ఏక పక్ష విజయాన్ని అందించారని, ప్రజల ఆశయాల సాధన కోసం నూతన ప్రభు త్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం వెలువ డిన శాసనసభ పార్ల మెంట్ ఎన్నికల ఫలితాలలో కూటమి నాయకులు ఘన విజయం సాధించారు. బుధవారం ఎంపీపీ ఆదినారాయణ యాద వ్ స్వగ్రామంలో భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, కూటమి పక్ష నాయకులకు, కార్యకర్తలకు, అభిమా నులకు, ప్రజలకు పంపిణీ చేసి సంబరా లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన దాడులు, దౌర్జన్యాలు, అవినీతి, ప్రజాస్వామికి పాలన విధానాల వల న అన్ని వర్గాల వారు ఇబ్బందులకు గురి అయ్యారు అన్నారు. ఉద్యోగాలు, ఉపాధి లభించక నిరుద్యో గులు, ప్రభుత్వ సహాయం అందక రైతాం గము, పనులు లేక కూలీలు భావన నిర్మాణ కార్మికులు చేతి వృత్తుల వారు దుర్భర పరిస్థితులకు గురి అయ్యారన్నారు. స్థానికంగా ఉపాధి లభించకపోవడంతో గత్యంతరం లేని స్థితిలో వలసలు పోవడం జరిగిందన్నారు. అన్ని వర్గాల వారు తాము పడుతున్న బాధలను స్వేచ్ఛగా తెలపలేని నిస్సహాయ స్థితిలో వైకాపా ఐదు సంవత్స రాల పాలన భరించా రన్నారు. తమ కంది వచ్చిన ఎన్నికల అవకాశంతో వైకాపాను తిరిగి కోలుకోలేని స్థాయిలో దెబ్బ కొట్టి తమ ఆవేశాన్ని ప్రకటిం చారన్నారు.

అలాగే కూటమి పక్షాలు ప్రజా సంక్షేమం అభివృద్ధి, భావితరాలకు భరోసా, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నిలపడానికి ప్రకటించిన పథకాల అమలుపైన కూటమిపై నమ్మకం ఉంచి అఖండ మెజారిటీతో అధికారాన్ని అందించారన్నారు.. అనంతరం ధర్మవరం నూతన శాసన సభ్యులుగా ఎన్నికైన సత్య కుమార్ యాదవ్ కు శుభా కాంక్షలు తెలపడానికి తరలి వెళ్లారు. ధర్మవరం నియోజకవ ర్గ నూతన శాసనస భ్యునిగా ఎన్నికైన అసత్య కుమార్ యాదవ్ ను అభినం దించడానికి మండల కేంద్రంలోని బిజెపి తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

## తెదేపా శ్రేణుల సంబరాలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : కూటమి అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్ అత్యధిక మెజార్టితో కదిరి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల పరిధిలోని యస్.మొలకలపల్లి గ్రామంలో నాయకులు మాజీ సర్పంచ్ ఓబులేసు, చెవిటి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, పీ.హరినాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏం.అగ్రహారం, చెవిటి వారి పల్లి, దళితవాడ సంబరాలు నిర్వహిం చారు. నాయకులు, అభిమానులు భారీగా బాణా సంచా పేల్చి, 90కేజీల కేకును కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ముఖ్య మంత్రిగా చంద్రబా బును, కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ ను ఎన్నుకోవడం చాలా సంతోషం అని.సైకో పాలన కు చమరగీతం పాడి తగిన బుద్ధి చెప్పారన్నారు.చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుం దని , ప్రజలకు మంచి రోజులు వస్తున్నాయని జైకందికుంట ...జై తెదేపా అంటూ నినాదాలు చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలని అనేపాటకు నాయకులు ఎంతో ఉత్సాహంతో నృత్యాలు చేశారు. కార్యక్ర మంలో బావాజీ, గ ణేష్, విశ్వనాథ్, హాసన్ సాబ్, శంకర్, ఆది, రమణ, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## టిడిపి కూటమి గెలుపుపై 10వ డివిజన్‌లో సంబరాలు..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలుపొందడంతో నగరంలో పదో డివిజన్‌లో పోతుల లక్ష్మీనరసింహులు ఆధ్వర్యంలో బుధవారం టిడిపి నాయకులు, కాలనీ ప్రజలు కేక్ కట్ చేసి, పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దగ్గుపాటి ప్రసాద్‌ను కలసి గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా టిఎన్టియుసి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు పోతుల లక్ష్మ నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలనకు చమర గీతం పాడి సైకిల్ పాలనకు స్వాగతం పలికిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞ తలు తెలియజేశారు. అనంతపురం నగరంలో దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు 23 వేలకు పైగా మెజారిటీని ఇవ్వడం చాలా సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. నగరంలో వాణిజ్య వ్యాపారులకు, కార్మి కులకు, కర్షకులకు, ఆటో డ్రైవర్లకు, ట్రైలర్లకు ,మహిళలకు నగర ప్రజ లకు నిత్యం అందుబాటులో ఉంటూ దగ్గుపాటి ప్రసాద్ మంచి మన్నన లను పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ డివిజన్ ఆంజనేయులు, వెంకటరాముడు, పోతుల మంజునాథ్, కుల్వం త్ ,రాజేశ్వరి, బాబా ఫక్రుద్దీన్, శ్రీధర్, విజయ్ కుమార్, దాసరి పెద్దన్న, నాగరాజు, చికెన్ గోపాల్, మున్వర్, సంబరాలు జరుపుకున్నారు.





## గొడవల జోలికెళ్లకుండా ప్రశాంతంగా మెలగండి..

- జిల్లా ఎస్పీ గౌతమిశాలి..
- రాప్తాడు, ఆత్మకూరు మండలాలలోని సమస్యాత్మక గ్రామాలలో పర్యటించిన ఎస్పీ..
- ఆయా గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడి తాజా పరిస్థితులపై ఆరా..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి విజ్ఞప్తి చేశారు. రాప్తాడు మండలం బుక్కచెర్ల, పాలచెర్ల గ్రామాలలో , ఆత్మకూరు మండలం తోపుదుర్తి, సనప, మదిగుబ్బ, బి.యాలేరు గ్రామాలలో జిల్లా ఎస్పీ బుధవారం పర్యటించారు. సమస్యాత్మక గ్రామాలలోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఆయా గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. ఎన్నికల ఘట్టం పూర్తిగా ముగిసిందని... వాటిని మరచి గ్రామాల్లో ఒకరికొకరు సుహృద్భావ వాతావరణంలో జీవించాలని కోరారు. ఘర్షణలు, హింసాత్మక ఘటనల జోళికెళ్లి కేసుల్లో ఇరుక్కుపోవద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుల ద్వారా చట్టపరిధిలో పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రశాంతత లోపించే విధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యాత్మక గ్రామాల పర్యటనకు మునుపు రాప్తాడు పోలీసు స్టేషన్ ఎస్పీ సందర్శించారు. ఆ పోలీసు స్టేషన్ పరిధి లోని తాజా పరిస్థితులను సి.ఐ మునిస్వామిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ముగిసినప్పటికీ అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు ఉత్పన్నం కాకుండా కట్టడి చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, ఇటుకలపల్లి సి.ఐ నరేంద్రరెడ్డిలు వెంట వెళ్లారు.

## ఇది ధర్మవరం ప్రజల గెలుపు

- ప్రజలు రాక్షస పాలనకు ముగింపు పలికారు..
- ఇక నుంచి ధర్మవరం అభివృద్ధి బాధ్యత నాది..
- ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్..



ధర్మవరం మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో తన గెలుపు ముమ్మాటికి ధర్మవరం ప్రజల గెలుపేనని ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన సత్య కుమార్ యాదవ్‌ను అభినందనలు తెలియజేయడానికి పట్టణంలోని బిజెపి కార్యాలయానికి బుధవారం వేలాది ప్రజలు తరలివచ్చారు. ఉదయం నుండి బిజెపి టిడిపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు గజమాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో సత్య కుమార్ కు అభినందనలు తెలిపారు. వేలాది ప్రజలు గుమి కూడడంతో పార్టీ కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఆదరించి చిరస్మరణీయమైన విజయాన్ని అందించిన ధర్మవరం ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు కేతిరెడ్డి అరాచక పాలనలో అభివృద్ధికి దూరమైన ధర్మవరం నియోజకవర్గాన్ని జాతీయస్థాయిలో పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ ఓటు ద్వారా రాక్షస రాజ్యానికి అంతం పలికారని, ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తానని చెప్పారు. గత ఐదేళ్లుగా అరాచకాలు కబ్జాలు రౌడీయిజం వల్ల కష్టాలు పడిన ప్రజలు ఇకపై ప్రశాంతంగా ఉండవచ్చని చెప్పారు.

## నీట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నీట్ పరీక్షా ఫలితా లలో చెందిన మండలానికి చెందిన గణేష్ నాయక్ ప్రతిభ చాటారు. 720 మార్కులకు గాను 656 మార్కు లు సాధించి, ఆల్ ఇండియా స్థాయిలో 24 6 2 6 ర్యాంకు ను, తమ కేటగిరిలో 116 ర్యాంకును సాధించి ప్రతిభను చాటుకు న్నారు. గణేష్ నాయక్ తల్లిదండ్రులు ఉపా ధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్నారు. తండ్రి వెంకటేష్ నాయ క్ మండల పరిధిలోని పూజారి తాండాలో ప్రభుత్వ ఉపాధ్యా యునిగా, తల్లి తులసి రామస్వామి తండా లోని ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.



## ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందికుంట

**- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**

కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ ఘన విజయం సాధించడం జరిగింది. బుధవారం పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీలక్ష్మీనరసింహస్వామిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దర్శనం కోసం రాగా.. ఆలయ అర్చకులు తూర్పు రాజగోపురం వద్ద ఎమ్మెల్యే కందికుంటకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి వారి ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆపై స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేసి, ఆపై వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఆపై శేషవస్త్రం కప్పి సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్‌కు ఘన సన్మానం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : 2024 ఎన్నికల ఫలితాలలో దేశ కమ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించింది. ఏంటి కోటమి తరపున కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ వైసిపి అభ్యర్థి పై ఘనవి జయం సాధించారు. విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిగువ గూటిబైలు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆయనకు పూలమాలలు దృశ్యాలతో సన్మానిం చి ఒకరినొకరు స్వీట్లు తెరిపించుకొని అభినం దనలు తెలియజేసుకున్నారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని, మండలాన్ని సైతం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభివృద్ధి చేస్తారని తెలియ జేశారు. ఎన్ పి కుంట మండలంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట విజయానికి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నట్లు షేక్ బాబ్జాన్ పేర్కొన్నారు. నాన్నన్న రోజుల్లో ప్రతి కార్యకర్తను తగిన న్యాయం చేస్తారని తెలిపారు. కార్యక్రమం లో నాయకులు చిన్న ఇరగప్ప, రామాంజులు, ఆదెన్న రమణ, కృష్ణమూర్తి, రెడ్డప్ప శ్రీరాములు, దేవ, భాస్కర, మల్లికార్జున, అంజి, సింహాద్రి , సురేష్, ఈశ్వర ,ఆనంద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు,
యల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు,
పెద్దవడుగూరు, యాడికి.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అనంత పురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున మొక్కల నాటే కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి పరిరక్షించు కోవాల్సిన బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పరిరక్షణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణం పరిరక్షించుకోవడం ద్వారా ప్రజల మనుగడ ఉంటుందని తెలిపారు ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి వాతావరణ కాలుష్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత తమదని కోరారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని భవిష్యత్తు తరాలకు కానుకగా ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున సాగుతోందని తెలిపారు. దీనిని మరింత విస్తృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ లు డాక్టర్ హేమలత, డాక్టర్ పద్మజ, డాక్టర్ సునీత, నర్సింగ్ సూపరింటెండెంట్ రజిని, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ హరి పాల్గొన్నారు.

